
'ఆటా' పోటీల్లో ఎంపికైన కథ

-వియోగి




# సగటు మనిషి

సాయిబాబా భయపడుతూ మేనేజరు గదిలోకి వచ్చాడు.

"ఏం సాయిబాబా! వరలక్ష్మిగారి క్లైయిము సెటిల్ చెయ్యలేదట... ఎన్నాళ్ళయింది నీకిచ్చి! పది లక్షల రూపాయలు, ఆమెకు ఒక్క రోజుకు ఎంత వడ్డీ నష్టమో తెల్సా?" హూంకరించాడు బాసు.

ఎదురుగా కుర్చీలో వరలక్ష్మి!

"లేదు సార్- హెడ్డాఫీసు వాళ్ళు అడిగిన కొన్ని కాగితాలు ఆమె ఈరోజే యిచ్చారు." వినయంగా చెప్పాడు.

"అవునయ్యా! ఆలస్యం అవుతుంది. అందుకని చెక్కు కూడా తయారుచేయించకుండా ఆపుతావా! ముందే రెడీ చేసి ఉంటే ఆమె చెక్కు తీసుకొని బ్యాంకులో వేసుకునేది కదా!" కోపంగా అన్నాడు.

అన్నీ కాగితాలు యిచ్చింతర్వాతే చెక్కు తయారుచేయించాలని రూలు. ఆమాటకొస్తే అంతకుముందు ఒక క్లయిములో మైనర్ రిక్వయిర్‌మెంటు ఉండగానే చెక్కు రెడీ చేస్తే ఈతనే తనమీద ఎగిరాడు- "అన్నీ రాకుండా ఎందుకు తయారుచేశావు- ఏమొచ్చింది అంత తొందర!" అని - అది కేవలం పదివేలకేసే!

"ఇంకోసారి నీ వైపు ఆలస్యం అయితే ఊరుకోను. ఏం చేస్తావో నాకు తెలీదు- ఒంటిగంటలోగా వీరికి చెక్కు యిచ్చి పంపాలి!" ఆర్డరు చేశాడు బాసు.

వరలక్ష్మి ముసిముసి నవ్వులు నవ్వుకుంటున్నది.

చెక్కు యిప్పించడమంటే పెద్ద తతంగం! రెండుమూడు సెక్షన్లతో పని- ఎక్కడ ఎవరు లేకపోయినా పనికి అంతరాయం కలుగుతుంది. బాసు వాళ్ళనెవరిని ఏమీ అనలేడు- తనే తేరగా దొరికాడు.

సరిగ్గా ఒంటిగంటకు ఆమెకు చెక్కు యిచ్చేసరికి దేవుడు దిగొచ్చాడు. దీనికి చాలామంది కాళ్ళు పట్టుకోవలసి వచ్చింది- తన స్వంత పనికోసంలా...!

వరలక్ష్మి కనీసం ఇతనికి థ్యాంక్సు చెప్పకుండా బాసుకు చెప్పి వెళ్ళిపోయింది.

ఆరు గంటలకు ఇంటికొచ్చేసరికి సావిత్రి రుస రుసలాడుతున్నది.

"మీకు ఇల్లువాకిలి పట్టవు- ఎప్పుడూ ఆఫీసు- ఆఫీసరు!"

"ఏం జరిగింది ఇప్పుడు?" భయపడుతూ అడిగాడు.

"సత్తిగాడు ట్యూషన్‌కు పోతానని ఏడుస్తున్నాడు, పట్టించుకున్నావా?"

"ఏడో క్లాసుకు ట్యూషనేంటే! మా కాలంలో డిగ్రీలో కూడా ఎరుగం!"

"అయ్యో! మీది ఇక్ష్వాకుల కాలం, అలా జరగకుంటే ఎలా జరుగుతుంది. కాలం మారిపోయింది. ఒకటో క్లాసుకే ట్యూషన్ కావాలి. సిలబస్ అలా ఛస్తున్నది. వెంటనే వాడ్ని అరుణ టీచర్ దగ్గర చేర్చి రండి". హుకుం జారీచేసింది సావిత్రి.

"అది కాదే- ఖర్చుమీద ఖర్చు- మళ్ళీ ఇదొకటా! మళ్ళీ వాడ్ని ఎవరు తీసుకొస్తారు- ఎవరు దింపుతారు?"

"మీరు వున్నారుగా- మీకు చేతకాకపోతే సైకిల్ కొనివ్వండి- ఇంకేం మాట్లాడొద్దు- నాకు తిక్కలేస్తుంది- చేర్పించి రండి" ఫైనల్‌గా చెప్పింది.

సాయిబాబా మారు మాట్లాడకుండా సత్తిగాడ్ని తీసుకుపోయి సదరు అరుణమ్మ దగ్గర చేర్పించి, ఫీజులు వగైరాలు మాట్లాడి వచ్చాడు.

పక్కింటికి తొమ్మిదిన్నరకు ఫోన్ వచ్చింది, సావిత్రికి!

సారాంశం- ఆమె చిట్టి చెల్లెలుకు పెళ్ళి కుదిరిందట. తను వైజాగ్ అర్జెంటుగా వెళ్ళాలట...

"అది కాదే- నువ్వు వైజాగ్ పోతే, పిల్లలగతి ఏమవుతుంది? వాళ్ళ చదువులు ఏమవుతాయి? అస్సలు డబ్బులున్నాయో లేదో చూసుకోవద్దా!" అన్నాడు.

"ఏమండీ! జరక్క జరక్క నా చిట్టిచెల్లెలు పెళ్ళి జరుగుతున్నది. కనీసం వారం ముందుపోయి ఉండాలి. సడన్‌గా ఫిక్సు అయిందట! వాళ్ళకు నేను ఎంతో సాయం చెయ్యాలి" చెప్పింది.

"పిల్లల చదువులు?" అడిగాడు. ఉన్నది ఇద్దరే అయినా చదువుతున్నది ఏడు, నాలుగు అయినా అటెండెన్సు గట్రా ఉన్నాయి. ఆ స్కూలు ప్రిన్సిపాలు చాలా కఠినంగా ఉంటాడు.

"పోనీ మీరో పని చెయ్యండి- పెళ్ళికి రెండు రోజులు ముందు వీళ్ళని పట్టుకురండి- నేను వెళతాను!" సింపుల్‌గా చెప్పింది సావిత్రి.

"తిండి తిప్పలు, వీళ్ళ ఏడ్పులు- కొట్లాటలు" నసిగాడు.

సావిత్రి గెలిచింది అని రాయనవసరం లేదు. ఆమె ఉదయం వెళ్ళిపోయింది. సాయిబాబా పిల్లల్ని పెట్టుకొని- వాళ్ళ మంచిచెడ్డా చూస్తూ పెళ్ళిదాకా ఉండిపోయాడు.

ఏడ్చుకుంటూ బాసు ఓ రెండురోజులు సెలవిచ్చాడు- ఓ ఆదివారం కలసి వచ్చింది.

"అదేంటోయ్- అల్లుడు! పెళ్ళికి ఓ వారం ముందొస్తావనుకున్నాం! మరీ ముహూర్తం టైంకు రావడం!" మామగారు విస్తుపోతూ అడిగాడు.

"సారీ అండీ! లీవు దొరకలేదు" భయపడ్తూ చెప్పాడు.

పెళ్ళి ఘనంగా జరిగింది. ప్రెజెంటేషన్ దగ్గర ఇబ్బంది పడ్డాడు.

"కనీసం వెయ్యినూట పదహార్లు చదివించకపోతే మనకి ప్రిస్టేజి ఉండదండి!" సావిత్రి చెప్పింది.

"రెండొందలు కూడా నా దగ్గర లేవు. చాలా టైట్‌గా ఉంది" చెప్పాడు.

"మీ వెధవ జీవితం ఇంతే! మీరిలా అంటారనే పక్కింటావిడ

"అయ్యో! మీది ఇక్ష్వాకుల కాలం, అలా జరగకుంటే ఎలా జరుగుతుంది. కాలం మారిపోయింది. ఒకటో క్లాసుకే ట్యూషన్ కావాలి. సిలబస్ అలా ఛస్తున్నది. వెంటనే వాడ్ని అరుణ టీచర్ దగ్గర చేర్చి రండి".

దగ్గర అప్పు తీసికుని వచ్చాను- చదివించండి!" సావిత్రి దర్జాగా చెప్పింది.

"తీర్చాల్సింది నేనేగదా! ఎలా తీరుస్తానో!" భయపడుతూ చదివించాడు సాయిబాబా. పెళ్ళి జరిగిన మరునాడు వెళదామని బయలుదేరదీశాడు.

"అదేంటి అప్పుడే వెళతారా! ఓ రెండు రోజులుండి పోండి. ఎవరూ లేకపోతే పెళ్ళి యిల్లు బోసిపోతుంది" మామగారు చెప్పారు.

"అబ్బే కాదండి- సెలవు దొరకలేదు" చెప్పాడు.

"అరే! మీ ఆఫీసు గురించి నాకు బాగా తెల్సు- అస్సలు సెలవు పెట్టకుండానే - సెలవుని వాడేసుకుని- నెలరోజుల తర్వాత సెలవు చీటీ యిస్తారు- నువ్వేంటి ఇంత భయపడతావు!" మామగారు ఆశ్చర్యపోయారు అల్లుడు పనిచేసే డిపార్టుమెంటుతో ఉన్న పరిచయంతో.

"ఉండొచ్చు! కాని మా బాసు అదోటైపు!" చెప్పాడు.

"ఆయనగాదు- ఈయనే అదో టైపు- నాన్నగారు అడుగుతున్నప్పుడు- వద్దనడం మంచిదికాదు- ఎల్లుండి వెళదాం!" సావిత్రి చెప్పేసింది తన తీర్పు.

మనసు కష్టం కలిగినా ఏమీ మాట్లాడలేకపోయాడు. రెండురోజులు లీవు పొడిగించి వచ్చి జాయిన్ అయిన సాయిబాబాను బాసు చెడామడా తిట్టిపోశాడు.

"ఏమయ్యా ఆఫీసనుకున్నావా? ఇల్లనుకున్నావా! పెళ్ళికి పోయినవాడివి అక్కడే సెటిలయిపోతే యిక్కడ అర్జెంటు పనులు ఎవరు చూస్తారయ్యా! హెడ్డాఫీసునుండి ఎన్ని ఫోన్లు వచ్చాయో తెల్సా, అర్జెంటుగా రిటర్న్సు కావాలని, వాళ్ళకి ఏం చెప్పుకోవాలి!"

"అదేంటి సార్, నా సెక్షనులో ఇంకా స్టాఫ్ ఉన్నారు కదు సార్, వాళ్ళకి చెబితే చేసి ఉండేవాళ్ళు!"

"వాళ్ళకి ఏం తెలుస్తుందయ్యా! ఎవరి పని వాళ్ళ చెయ్యాలి- ఇంకోసారి ఇలా జరిగితే ఐ కాంట్ టాలరేట్!" చెప్పాడు.

సీట్లోకి వచ్చి కూర్చున్న అతనికి రోత పుట్టింది తన జీవితం మీద. ఎన్ని ఆశలు పెట్టుకుని ఈ డిపార్టుమెంటులో చేరాడు, ఏం జరుగుతున్నది!

పనిచేయని వాడిని అడిగే దమ్ములు ఎవరికీ లేవు. కష్టపడి పనిచేసే వాడినే ఇంకొంచెం ఎక్కువ పనిచెయ్యమని దబాయిస్తారు. యాభై శాతం పని ఎగ్గొట్టి తిరిగే వాళ్ళయితే మిగతా వాళ్ళు ఎంతకని కష్టపడితే వర్కింగు రిజల్ట్సు వస్తాయి?

అస్సలు దీనికంతా తన పేరంట్స్ కారణం.

తను డాక్టరు కోర్సులో చేరుదామనుకున్నాడు- అప్పుడు తండ్రి అడ్డుపడ్డాడు.

"నాన్న! నేను మెడిసిన్ చేరతాను" చెప్పాడు ఇంటర్ అయిన తరువాత సాయిబాబా.

"ఛీ! ఛీ డాక్టరయి ఏం సుఖపడతావ్!" తండ్రి ఆశ్చర్యపోయాడు.

"అదేంటి! డాక్టరయి- పేషంట్లకు మందులిస్తూ- కారులో తిరుగుతూ ఉంటాను" చెప్పాడు ఆశ్చర్యపోతూ సాయిబాబా.

"నీ మొహం, డాక్టరంటె తమాషా అనుకున్నావా! ఏ టైంలో పిల్చినా పోవాలి- రాత్రి సుఖంగా నిద్రపోతానంటే కుదరదు. ఎవడి ప్రాణం మీదకొచ్చినా నువ్వు పరుగెత్తాలి. ఒకవేళ ప్రాణం పోయిందనుకో మొరటువాళ్లు ఉంటే నువ్వే తీశావంటారు. జాగ్రత్త!" తండ్రి చెప్పాడు.

"నిజమే! కాని- నాకు అది చాలా యిష్టం!"


"నీ మొహం! కుర్రకారువి- నీకేం తెల్సు- డాక్టరంటే ఎక్కడో పల్లెలో పడేస్తారు- ఎన్ని పాలిటిక్సు, ఏం కథ, శవాలతో వ్యాపారం!"

"ప్రైవేట్ ప్రాక్టీసు పెట్టుకుని టౌనులోనే ఉండొచ్చు!"

"నీ దగ్గరికి ఒక్క పేషంటు రాడు- తెల్సా!" కసిరాడు.

అలా దాదాపు పదిహేను రోజులు తను మెడిసిన్ చదువుతానని, తండ్రి వద్దని జరిగింది. చివరికి తల్లి రాజీ మార్గం చెప్పింది. "ఎంట్రన్సు ఎగ్జామ్ రాయమనండి- ఒకవేళ సీటు వస్తే చేరతాడు- లేకపోతే ఏ బియస్సీనో చేరి మన కళ్ళెదుట చదువుతాడు!"

సరే! ఆ మాత్రం ఒప్పుకున్నారు కదాని కష్టపడి చదివాడు. బ్యాడ్‌లక్ కొంచెంలో ర్యాంకు మిస్సయింది. గవర్నమెంటు కాలేజీలో రాలేదు సీటు.



పనిచేయని వాడిని అడిగే దమ్ములు ఎవరికీ లేవు. కష్టపడి పనిచేసే వాడినే ఇంకొంచెం ఎక్కువ పనిచెయ్యమని దబాయిస్తారు. యాభై శాతం పని ఎగ్గొట్టి తిరిగే వాళ్ళయితే మిగతా వాళ్ళు ఎంతకని కష్టపడితే వర్కింగు రిజల్ట్సు వస్తాయి?

ప్రైవేటు కాలేజిలంటే వేలకువేలు లక్షలకు, లక్షలు. తండ్రి పంపనన్నాడు. ఇంకా చదివించాల్సిన పిల్లలు- పెళ్ళికావల్సిన ఆడ పిల్లలు ఉన్నారని చెప్పి. జీవితంతో రాజీపడిపోయి బియస్సీలో చేరిపోయాడు. ఆసక్తిలేని చదువు. అలా నత్తనడక నడిచింది.

యమ్మెస్సీ చదివి లెక్చరరు అవుదామనుకున్నాడు.

బియస్సీ కాగానే తండ్రికి తెల్సిన ఓ డిపార్టుమెంటులో ఉద్యోగాలున్నాయని తెల్సింది.

"ఏరా! ఓ అప్లికేషన్ పడెయ్యి- ఉద్యోగం కోసం ట్రై చేస్తా!" తండ్రి చెప్పాడు.

"అప్పుడే ఉద్యోగమా! నో! నేను యమ్మెస్సి చెయ్యాలి. నా ఫ్రెండ్సుతోపాటు చదువుకోవాలి - ఆ తర్వాత లెక్చరర్ అవుతాను." భయపడుతూ చెప్పాడు.

"కలలు చాలా కంటున్నావు కాని పైసలుండొద్దు!" తండ్రి.

"స్కాలర్‌షిప్ వస్తుంది. దాంతోనే చదువుకుంటా" చెప్పాడు.

"ఒరే! ఎంత చదివినా చివరికి చేసేది ఉద్యోగమేకదరా- అదేదో యిప్పుడే చెయ్యి" తండ్రి బ్రతిమాలుతూ చెప్పాడు.

"నిజమే! కాని ఇప్పుడు నువ్వు చెప్పేది గుమాస్తా ఉద్యోగం- నేను చేద్దామనుకుంటున్నది గెజిటెడ్ ఆఫీసరు ఉద్యోగం!" చెప్పాడు.

"ఒరే! నువ్వు ఆకాశంనుండి దిగి వచ్చావా! అయినా ఆఫీసరు పోస్టులు ఖాళీగా ఉన్నాయా- పిల్చి నీకివ్వడానికి- అక్కడ ఎవరూ మన మేనమామలు లేరు తెల్సా! సరే! నువ్వు యమ్మెస్సీ చేసింతర్వాత అసలు ఉద్యోగమే రాలేదనుకో అప్పుడేం చేస్తావు? మనకు ఆస్తిపాస్తులులేవు తినీ కూర్చోవడానికి- నా సర్వీసు అయిపోవచ్చింది."

తండ్రి ముంచుకు రానున్న కష్టాల్ని చెప్పాడు. బాధ్యతల్ని వివరించాడు.

ఇలా జరుగుతుండగా తల్లి సర్దిచెప్పింది.

"ఒరే సాయీ! నా మాట విను- అప్లయి చేసినంత మాత్రాన ఉద్యోగం రాదురా- ఎలాగు నువ్వు యమ్మెస్సీలో చేరడానికి యింకా టైం ఉందిగా- ఒక ట్రయల్ వెయ్యి వచ్చినప్పుడు ఆలోచిద్దాం! రాలేదనుకో ఓ అనుభవం మిగులుతుంది." తల్లి మాటలు విని సాయిబాబా అప్లైచేశాడు. వచ్చింది. క్యాజువల్‌గా రిటన్ టెస్టులు అన్ని తెల్సినవే రావడంతో పరీక్ష బాగా రాశాడు. ఇంటర్వ్యూ సరదాగా తీసుకుని చేశాడు.

ఉన్నట్లుండి అప్పాయింట్‌మెంట్ ఆర్డర్లు వచ్చాయి.

"ఎప్పుడు చేరతావు"- తండ్రి అడిగాడు.

"చేరను- నాకిష్టం లేదు." భయపడుతూ చెప్పాడు.

"అదేంటి- ఉన్న ఊళ్ళో బంగారంలాంటి జాబ్ వస్తే వద్దంటావా! రేపు ఏదీ రాకపోతే అడుక్కుతింటావ్!" హెచ్చరించాడు- తండ్రి చిందులు వేస్తూ.

"ఇటువంటి క్లర్కు పోస్టులు బోల్డు వస్తాయి"- ఆత్మవిశ్వాసంతో చెప్పాడు సాయిబాబా!

"ఆ! భగవంతుడు మనకు ఇచ్చే అవకాశం ఒకటే ఉంటుంది. అది అందుకోకపోతే మన ఖర్మ!" చెప్పాడు తండ్రి- చాలా బాధపడుతూ.

"అదృష్టం తలుపుతడుతూ ఉంటే- వద్దనే మూర్ఖులెవరు?" తల్లికూడా అంది ఒకరోజు- తండ్రి కొడుకుల మధ్య జరుగుతున్న కోల్డువారుని గమనించి.

సాయిబాబా తన ఫ్రెండ్సుకు చూపించాడు ఆర్డర్లు. అతనితోపాటు ఆ పోస్టుకు రాసి రానివాళ్ళు ఇద్దరున్నారు- వాళ్ళల్లో.

"నీకేమన్నా- పిచ్చా- వెర్రా- చదువుకోవాలంటే ఎప్పుడైనా చదువుకోవచ్చు- కరెస్పాండెన్సు చెయ్యచ్చు- ప్రైవేట్‌గా చెయ్యచ్చు. కాని ఉద్యోగాలు అనుకున్నప్పుడు వస్తాయా? అంతగా అయితే చేతిలో ఒకటి ఉంచుకుని బెటర్ పోస్టుకు ట్రై చెయ్యి" మిత్ర మండలి సలహా యిచ్చింది. సాయిబాబా తల తిరిగిపోతున్నది.

ఓ రెండు రోజుల తర్వాత తండ్రి తేల్చి చెప్పాడు.

"నువ్వు ఉద్యోగంలో చేరకపోతే నీకు నాకు ఏ సంబంధం లేదనుకుంటాను- ఇంక చదువు చట్టుబండలు ఏం చదివించను ఇంట్లోంచి వెళ్ళిపో!"

సాయిబాబా బిత్తరపోయాడు. తల్లిచాటు చేరాడు. "ఒరే! మీ నాన్నగార్కి కోపం రాదు- వస్తే పోదు- ఆలోచించు" తల్లి చెప్పింది.

అలా ఉద్యోగం అనే అడుసులో చిక్కుకుపోయి గిలగిలలాడుతున్నాడు. ఆ తర్వాత తల్లిదండ్రుల బలవంతం మీద సంసారం అనే ఊబిలో దిగిపోయాడు సాయిబాబా.

కాలం గడిచిపోతున్నది- వేగంగా.

సత్తిగాడు ఎమ్‌సెట్ రాశాడు. ర్యాంకు కొంచెం తగ్గింది. గవర్నమెంటు కాలేజీలో అయితే ఇంజనీరింగు సీటు రాలేదు- ప్రైవేట్‌లో వచ్చింది కాని అది చదువుకోవడం కాదు కొనుక్కోవడమే!

లక్షలతో పని.

"సత్యం! వచ్చే సంవత్సరం ఎమ్‌సెట్ రాసి ర్యాంకు తెచ్చుకుని గవర్నమెంటు కాలేజీలో చేరుదువుగానిలే- మనకు అంత స్తోమత లేదు." చెప్పాడు తన ఆర్థిక పరిస్థితి తెలుపుతూ.

"నాకదేం తెలీదు- నేను చేరాల్సిందే!" సత్యం చెప్పాడు.

(మిగతా 12వ పేజీలో)

# అనువాదం అనుకోలేం!

రచయితలకు పాఠకులంటే మొదట గౌరవం వుండాలి. పాఠకులు కూడా తనలాగే చదువుకున్నవారనీ, తన పుస్తకంకూడా చదువుతారని, కనీసం పాఠకులు తన పుస్తకం చదవాలనే ఆశా, అంచనా వుండాలి. ప్రచురణకర్తలకూ యిదే వర్తిస్తుంది. డాక్టర్ ఎం.వి.రమణారెడ్డి రాసి ప్రచురించిన 'రెక్కలు చాచిన పంజరం' పుస్తకం చదివితే ఆయనకు పాఠకుల పట్ల విపరీతమైన గౌరవం వుందని అర్థమవుతుంది. హెన్రీ షారియర్ రాసిన సుప్రసిద్ధ ఫ్రెంచి నవల 'పాపియాన్'కు 'రెక్కలు చాచిన పంజరం' అనువాదం. ఈ నవలని ఆయన రెండు భాగాలుచేసి ప్రచురించారు. రెండో భాగం చూస్తే ఆయన పాఠకుల పట్ల ప్రకటించిన గౌరవం పుస్తకం తెరవగానే కనిపిస్తుంది. 'రెండు భాగాల్లో రెండవది' అని రాయడంతోనే ఆయన శ్రద్ధాసక్తులు కనిపిస్తాయి.

ఒక కాల పరిమితితో వెలువడే పత్రికలలో యెన్ని భాగాలయినా యధేచ్ఛగా ప్రకటించవచ్చు. దిన, వార పత్రికలలోనే సీరియళ్ళకు జరిగిన కథ ఇస్తూ వుంటారు. నిర్ణీత కాల పరిమితి వున్న పత్రికలే పాఠకులకు జరిగిన కథ వినిపిస్తే కాల పరిమితి లేకుండా ఒకే పుస్తకం రెండు భాగాలుగా వెలువడినప్పుడు పాఠకుడు తాను చదువుతున్నది రెండో భాగం అన్న విషయాన్ని గుర్తుకు రాకుండా చూడాలి. మొదటి భాగంలో యేం జరిగిందో చెప్పాలి.

'రెక్కలు చాచిన పంజరం' రెండో భాగంలో రచయిత మొదటి భాగం చదవని వారికి సైతం పుస్తకం అర్థమయ్యేలా జాగ్రత్తలు తీసుకున్నారు.

'నివేదిక' పేరిట రచయిత రాసిన కృతజ్ఞతల్లాంటి రచనలో 'పాపియాన్' అనువాదంలో తనకు యెదురైన సమస్యలు, అసలా పుస్తకాన్ని అనువాదం చేయడానికి ప్రేరణలు వివరించారు. ఇందులో అనువాద సమస్యలనుగూడా ఆయన తడిమారు. ఒక భాషలోని రచనని మరో భాషలోనికి తర్జుమా చేయడం చిన్న విషయం కాదు. భాష అనేది నిర్దిష్ట సమాజంలోని అవసరాలు, పరిసరాలు, సంప్రదాయాల సమాహారం. అందువల్ల ఒక భాషలోని పదాలన్నింటికీ సమానార్థకాలు మరో భాషలో దొరకవు అని రమణారెడ్డి నివేదికలో రాశారు. ఇది అక్షర సత్యం. 'మొట్టమొదట తయారయ్యే అనువాదం తెలుగు పదాల్లో వుంటుందే తప్ప, తెలుగు భాషలో వుండదు'అన్నారు. నిజమే. కేవలం అనువాదమయితే యెంత నిర్లక్ష్యంగా చేసినా పట్టించుకునేవారు తక్కువ. ఎందుకంటే నిర్లక్ష్యంగా రాసే రచనలను పాఠకులు పెద్దగా పట్టించుకోరు. అనేక విషయాలను జాగ్రత్తగా పట్టించుకుంటే తప్ప ఆద్యంతమూ చదవగల రచనలను చేయలేడు. తెలుగులో చేసే రచనలకంటే అనువాద రచనలను రచయిత అనేకసార్లు రాయవలసి వుంటుంది. రమణారెడ్డి అదే పనిచేసినట్టు నివేదనలో చెప్పుకున్నారు.

ఎం.వి.రమణారెడ్డి ఒక విషయంలో అదృష్టవంతుడే! పాపియాన్ ముప్పయి సంవత్సరాల క్రితమే తెలుగు పాఠకులకు పరిచయం. పాపియాన్ ఇంగ్లీషు అనువాదం 70లలోని యువతరాన్ని ఒక వూపు వూపింది. అప్పటినుంచి రెండు దశాబ్దాలపాటు ఆ నవల ప్రతి ప్రగతిశీల పాఠకుడి హస్తభూషణం అంటే ఆశ్చర్యపోనక్కరలేదు. తెలుగు సాహిత్య ప్రియులందరూ ఈ పుస్తకాన్ని యింగ్లీషులో చదివి వుంటారు. ఇంగ్లీషులో సినిమా కూడా వచ్చింది. కానీ తెలుగు అనువాదం చేసిన ఘనత రమణారెడ్డికే దక్కింది. 'రెక్కలు చాచిన పంజరం' ఆమూలాగ్రం చదివితే గతంలో 'రక్తాక్షరాలు' చదివినంత బావోద్రేకం కలుగుతుంది.

నివేదన, రెక్కలు చాచిన పంజరం ఆవిష్కరణ సభలో అనువాదకుడి ప్రసంగం ఈ రెండో భాగంలో చేర్చడం పాఠకుడికి మొదటి భాగం కూడా చదవాలన్న ఆసక్తిని పెంచుతాయి. అంతేకాక రెండో భాగానికి పరిపూర్ణతనిస్తాయి. 'సంక్షిప్తంగా మొదటి భాగాన్ని' కూడా యివ్వడంవల్ల మొదటి భాగంలో యేం జరిగిందో అర్థమవుతుంది. మొదటి భాగం చదవని వారిక్కూడా యిబ్బంది కలగకుండా రెండో భాగాన్ని ప్రచురించడాన్ని యిక్కడ తప్పకుండా మెచ్చుకోవలసిందే!

'పాపియాన్' నవల రచయిత హెన్రీ షారియర్ స్వీయానుభవం. తప్పుడు కేసులో శిక్షపడి జైలుపాలయిన పాపియాన్ స్వేచ్ఛకోసం చేసిన తీవ్ర ప్రయత్నమే ఈ నవలంతా. మొదటినుంచి చివరిదాకా ఉత్కంఠతో చదివించే పుస్తకం. ఎన్నిసార్లు చదివినా, చదివిన ప్రతిసారి ఒక కొత్త అనుభవాన్ని ఇస్తుంది. 'రెక్కలు చాచిన పంజరం' ఒక అనువాద నవల చదివిన అనుభవం కన్నా స్వతంత్ర నవల చదివిన అనుభూతిని కలుగజేస్తుంది. కొని చదివి దాచుకుని మరీ మరీ చదవవలసిన పుస్తకం అని చెప్పక్కరలేదు. ప్రతి ఒక్కరు చేసే పనే అది.

**-కె.ఎన్**

**రెక్కలు చాచిన పంజరం**

**(రెండో భాగం)**

**ఫ్రెంచి నవల,**

**మూలం: హెన్రీ షారియర్,**

**అనువాదం: డాక్టర్ ఎం.వి.రమణారెడ్డి,**

**వెల: రూ.100/-,**

**ప్రతులకు: ఎం.వి.రమణారెడ్డి,**

**ఖాదరాబాద్ (పి.వో),**

**ప్రొద్దుటూరు- 516 362.**



(9వ పేజీ తరువాయి)

"ఒసే! నువ్వన్నా చెప్పవే! మన జీతం ఎంత! మన ఖర్చెంత? మనం ఎలా భరించగలం!" భార్యను ప్రాధేయపడ్డాడు.

సావిత్రి నచ్చచెప్పడానికి ప్రయత్నించింది.

"నాన్న! మీరు చేర్పించారా సరి... లేకపోతే నేను మీకు దక్కను. ఆలోచించుకోండి! నేను బ్రతికి ఉండాలంటే ఒకటే మార్గం! నన్ను ఇంజనీరింగులో చేర్పించండి - లేదు, మీకు కొడుకు లేడనుకోండి- దట్సాల్!" సత్యం వార్నింగు ఇచ్చి వెళ్ళిపోయాడు.

ఈసారి సాయిబాబాతోపాటు- సావిత్రి కూడా భయపడింది. సత్యం ఎంత మొండిమనిషో ఇద్దరికి తెల్సు. వాడు అన్నంత పనిచేస్తాడు. దాంట్లో విచక్షణా జ్ఞానం ఉండదు.

తల తాకట్టుపెట్టి సత్యంను ఇంజనీరింగులో చేర్పించాడు.

# సగటు మనిషి

అలాగే, మూడు సంవత్సరాల తరువాత మాధవి మెడిసిన్‌లో చేరిపోయింది. కాలప్రవాహంలో- సాయిబాబా ఒంటరిగా ఉద్యోగంచేస్తూ ఆ ఊళ్లో ఉండిపోయాడు.

అనుకోని యాక్సిడెంట్‌లో సావిత్రి కన్నుమూసింది. అప్పటికే పిల్లల పెళ్ళిళ్ళు అయ్యాయి. వాళ్లు వేరువేరు పట్టణాల్లో ఉద్యోగాలు చేసుకుంటున్నారు బాగున్నారు.

ఆరోజు సాయిబాబా రిటైర్ అయిపోయాడు. ఆ ఊరు వదిలి కొడుకు దగ్గరికిపోయి ఉండాలనుకున్నాడు.

ఫోన్ వచ్చింది- కొడుకునుండి. "నాన్నా! మీ కోడలు గురించి నాకంటే మీకే బాగా తెల్సు- ఇక్కడ నీళ్ళు మీకు పడవు. ఆ ఊళ్ళోనే ఉండండి. నెలకోసారి నేనే వస్తా!"

భవిష్యత్తు అంటే భయంగా ఉంది ఇప్పుడు సాయిబాబాకు. రిటైర్‌మెంటు బెనిఫిట్లు చాలావరకు ముందే వాడుకున్నాడు పిల్లల చదువులకు- పెళ్ళిళ్ళకు. అతను పనిచేసే సంస్థలో పెన్షను ఆప్షను వద్దనుకున్నాడు. కనుక అతను వాడుకున్నదిపోగా పి.యఫ్., గ్రాట్యుయిటీ కొద్ది మొత్తంలో వస్తాయి. కాని స్వంత ఇల్లు- వాకిలి లేని సాయిబాబాకు అవి ఎంత కాలం సరిపోతాయి. పైగా ఆ డబ్బులకోసం ఎప్పటినుండో కూతురు, కొడుకు, అల్లుడు కోడలు టెండర్లు పెట్టి ఉంచారు. కాదంటే ఏమవుతుందోనని భయం!

తన పిల్లలే ఆస్తిగా భావించాడు- తీరా సావిత్రి చనిపోయింతర్వాత కథ అడ్డం తిరిగింది. పిల్లలకు తన మీదుండాల్సినంత భయం- భక్తి లేవని తెల్సుకున్నాడు.

అందుకే సగటుమనిషి సాయిబాబాకు భవిష్యత్తంటే భయంగా ఉంది. ★